## 177వ అధ్యాయం

## ١٧٧ ـ بَابُ مَا يَقُولُهُ إِذَا رَجَعَ وَإِذَا رَأَى بَلْدَتَهُ

# ప్రయాణం నుంచి తిరిగొచ్చి తమ నగరాన్ని చూడగానే ఏమని ప్రార్థించాలి?

فِيهِ حديثُ ابْنِ عُمَرَ السَّابقُ في باب تكبِيرِ المُسافِرِ إذا صَعِدَ الثَّنَايَا.

**ఇంతకు ముందు "ప్రయాణంలో మెరక ప్రాంతాలకు వెళ్తున్నప్పుడు 'అల్లాహు అక్బర్' అంటూ వెళ్ళాలి" అనే అధ్యాయంలో వచ్చిన ఇబ్నె ఉమర్ (రజి) హదీసు ఈ అధ్యాయానికి కూడా వర్తిస్తుంది.** *(967వ హదీసు)*

٩٨٧ ـ وعن أَنسٍ رَضيَ اللهُ عنهُ قال: أَقْبَلْنَا مَعَ النَّبيِّ ﷺ، حَتَّى إذا كُنَّا بِظَهْرِ المَدِينَةِ قال: «آيِبُونَ، تَائِبُونَ، عَابِدُونَ، لِرَبِّنَا حَامِدُونَ» فَلَمْ يَزَلْ يَقُولُ ذٰلِكَ حَتَّى قَدِمْنَا المَدِينَةَ. رواه مسلم.

987. హజ్రత్ అనస్ (రజి) కథనం : మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఒకసారి ప్రయాణానికి వెళ్ళి తిరిగొచ్చాం. మేమంతా మదీనా నగర సమీపానికి చేరుకోగానే దైవప్రవక్త (సల్లం) "ఆయిబూన, తాయిబూన, ఆబిదూన, లిరబ్బినా హామిదూన (మేము ప్రయాణం నుంచి తిరిగొస్తున్నవాళ్ళం, పాపాలమీద పశ్చాత్తాపపడేవాళ్ళం, ఆరాధించేవాళ్ళం, మా ప్రభువును స్తుతించేవాళ్ళం)" అని పఠించటం మొదలు పెట్టారు. మదీనా చేరుకునే వరకూ ఆయన అవే పలుకులు పలుకుతూ ఉన్నారు. *(ముస్లిం)*

*(సహీహ్ ముస్లింలోని హజ్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

ఏదయినా ప్రయాణానికి వెళ్ళి తిరిగొచ్చినప్పుడు తమ నగర సరిహద్దులకు చేరుకోగానే పైన పేర్కొనబడిన వాక్యాలు పఠిస్తూ నగరంలోకి ప్రవేశించాలి.